మ్రోగించెనే మురళి మ్రోగించెనే
మోహన కృష్ణుడు యమునాతటిపై
ఆ మురళీ గానామృతధారలు
నా మది దోచెను ఓ చెలీ

౧. గోపీకృష్ణుని రూపము నల్లన
మూపున దాల్చిన కంబళి నల్లన
గలగల పారే యమునా జలములు
శ్యామసుందరుని ఛాయ నల్లన

౨. మురళీ రవళి నా చెవుల సోకగా
పరవశించెనే తనువెల్ల
మీరా గుండెల రగిలే వేదన
వాయించరా గిరిధర గోపాలా